TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :29 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.23.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## ఆధార్‌తో ఆన్‌లైన్‌లో అప్లై చేయండి




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, వాటిని చేర్చాలని కోరుతూ ఆధార్ ధృవపత్రాన్ని చూపుతూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. వ్యక్తిగతంగా దరఖాస్తులు అందజేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఆ దరఖాస్తుతోపాటు ఎన్నికల కమిషన్ పేర్కొన్న 11 పత్రాల్లో ఏ ఒక్కదాన్నయినా లేదా ఆధార్ కార్డు కాపీని అందజేయవచ్చని వివరణ ఇచ్చింది. ఈ దరఖాస్తులు పెట్టుకోవడానికి ఓటర్లకు వారి పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ఏజెంట్లు సహాయపడేలా చూడాలని బీహార్‌లో గుర్తింపు పొందిన 12 రాజకీయ పార్టీలను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ ఆదేశించింది. ఈ విషయంలో ఇప్పటికే పిటిషనర్లు కాకపోత్తే, గుర్తింపు పొందిన ఆ రాజకీయ పార్టీలన్నీ కూడా ప్రతివాదులు గా వుంటాయని కోర్టు పేర్కొంది.

రాజకీయ పార్టీలకు 1.6 లక్షల మందికి పైగా పోలింగ్ కేంద్రాల ఏజెంట్లు ఉన్నప్పటికీ, వారి నుంచి రెండు అభ్యంతరాలు మాత్రమే రావడం పట్ల కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. మరోవైపు పోలింగ్ కేంద్రాల ఏజెంట్లు పేర్కొన్న అభ్యంతరాలను అధికారులు గుర్తించడం లేదని కొన్ని పార్టీలు తెలిపాయని కోర్టు పేర్కొంది. ఏజెంట్లు అందజేసే అభ్యంతరాలను పోలింగ్ కేంద్రాల అధికారులు (బీఎల్‌ఓ) అందుకున్నట్లుగా రసీదులు జారీ చేయడం లేదని కొందరు పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. దానిపై కోర్టు స్పందిస్తూ, భౌతికంగా దరఖాస్తులు అందజేసినప్పుడు రసీదులు ఇవ్వాల్సిందేనని కోర్టు బీఎల్‌ఓలను ఆదేశించింది.

ఈసీ తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది మాట్లాడుతూ ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎన్నికల కమిషన్‌కు సహకరించడానికి ముందుకు రావాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలదనీ, వారు సహకరించడం లేదని అన్నారు.

ఈరోజు వరకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఒక్క అభ్యంతరం లేవనెత్తుతూ దరఖాస్తు ఇవ్వలేదని, కోర్టును ఆశ్రయించలేదని చెప్పారు. దానిపై సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ఎఎం సింఘ్వి తీవ్రంగా స్పందించారు. బీహార్‌లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా తరపున తాను ప్రాతినిధ్యం వహిస్తున్నానని కపిల్ సిబల్ చెప్పారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, సీపీఐ, ఎన్సీపీ తదితర పార్టీలు సంయుక్తంగా దాఖలు చేసిన పిటిషన్‌పై తాను వాదనలు వినిపిస్తున్నానని సింఘ్వి తెలిపారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తరపున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ, చాలామంది రాష్ట్రానికి వెలుపల వలస కార్మికులుగా పనిచేస్తూ వుంటారని, వారు దరఖాస్తులు అందజేయలేరని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అన్ని పార్టీలకు పోలింగ్ కేంద్రాల స్థాయి ఏజెంట్లు లేరన్నారు. అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన ఆర్జేడీకి కూడా సగం నియోజకవర్గాల్లోనే ఏజెంట్లు ఉన్నారని తెలిపారు. దానిపై కోర్టు స్పందిస్తూ ఆధార్ కార్డులతో ఆన్‌లైన్‌లో ఏ ఓటరైనా తమ పేర్లు చేర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

స్వాగతించిన సీపీఐ(ఎం)

బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా అంశంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడాన్ని సీపీఐ(ఎం) స్వాగతించింది. మిగిలిన సమయం చాలా పరిమితంగా ఉన్నందున ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల పేర్లను తొలగించడం వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోవచ్చని పేర్కొంది. అయినా ఈ విషయంలో సుప్రీం కోర్టు జోక్యాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపింది.

# నీటి వాటా తేల్చాల్సిందే



, హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గోదావరి–కావేరి నదుల అనుసంధానం నీటి తరలింపులో సగం వాటాను తమకు కేటాయించాలని తెలంగాణ సర్కారు నీటిపారుదల శాఖ జాతీయ నీటి అభివద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ)ను డిమాండ్ చేసింది. శుక్రవారం కేంద్ర జలసంఘం చైర్మెన్ అతుల్ జైన్ అధ్యక్షతన జాతీయ నీటి అభివద్ధి సంస్థ గోదావరి పరివాహక రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాల అధికారులతో జలసౌధలో నదుల అనుసంధానంపై సమావేశం జరిగింది. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులు ఈ సమావేశంలో వర్చువల్‌గా హాజరయ్యారు. సీడబ్ల్యూసీ చైర్మెన్ అతుల్‌జైన్ అధ్యక్షత వహించారు. గోదావరి కావేరి నదుల అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో 74 టీఎంసీల వాటా ఇవ్వాల్సిందేననితెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇచ్చంపల్లి బ్యారేజీని కేంద్రం నిధులతో నిర్మించి నీటిని తరలిస్తే అభ్యంతరం లేదనీ, సమ్మక్క బ్యారేజీ నుంచి అనుమతించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. నదుల అనుసంధానంలో భాగంగా పోలవరం నుంచి బనకచర్ల నీటి తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని మరోసారి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కావేరి అనుసంధానంలో తెలంగాణలో సుమారు మూడు వేల ఎకరాలు ముంపుకు గురయ్యే అవకాశాలున్న నేపథ్యంలో నష్టపరిహారంపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు డిమాండ్ చేశారు. 33 శాతం నీటివాటా ఇచ్చేందుకు జాతీయ నీటి అభివద్ధి సంస్థ అంగీకారం చెప్పినప్పటికీ, తెలంగాణ ససేమిరా అంది. 50 శాతం నీటి వాటాకు అంగీకరిస్తూ విధానపరమైన నిర్ణయం తీసుకుంటేనే ఇచ్చంపల్లిలో బ్యారేజీ నిర్మాణానికి సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలంగాణ అధికారులు స్పష్టం చేశారు.

సమ్మక్క బ్యారేజీ పైనుంచి

ఈ సమావేశంలో సమ్మక్క బ్యారేజీ నుంచి నీటితరలింపు అంశాన్ని ఎన్‌డబ్ల్యూడీఏ అధికారులు ప్రస్తావించగా, తెలంగాణ అభ్యంతరం తెలిపింది. సమ్మక్క సాగర్ నుంచి నీటిని తరలించాల్సి వస్తే 83 నుంచి 87 మీటర్ల ఎత్తు పైనుంచి మాత్రమే అంగీకరిస్తామనీ, 83 మీటర్ల కింది నుంచి నీటిని తీసుకోరాదని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు స్పష్టం చేశారు. అయితే 83 మీటర్ల పైనుంచి నీటిని తరలిస్తే కేవలం 70 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉంటాయని జాతీయ నీటి అభివద్ధి సంస్థ అధికారులు చర్చల్లో ప్రస్తావించారు. అయితే ఇచ్చంపల్లిలో కేంద్రం నిధులతో బ్యారేజీ నిర్మించి 148 టీఎంసీలు తరలిస్తే అభ్యంతరం లేదనీ, ఆ నీటిలో 74 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని కోరింది. గోదావరిలో నీటివాటా 964 టీఎంసీలు ఉన్నప్పటికీ వరద జలాల్లో 1950 టీఎంసీల హక్కు తెలంగాణకు ఉండటంతో ఆ వాటాలు తేల్చాలని పట్టుబట్టింది. ఈ వాటాలు తేల్చిన అనంతరమే బనకచర్లపై ఆలోచిస్తామని తెలిపారు. తెలంగాణ స్పష్టమైన వైఖరితో వాదనలు వినిపించడంతో పాటు గోదావరి–కావేరి అనుసంధానంలో సగం వాటా తెలంగాణకు చెందాలని చేసిన ప్రతిపాదనలపై మరోసారి సమావేశం నిర్వహించి విధానపరమైన నిర్ణయాలను ప్రకటిస్తామని జాతీయ నీటి అభివద్ధి సంస్థ అధికారులు తెలిపారు. తెలంగాణపై ఆర్థిక భారం పడకుండా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుందని సీడబ్లూసీ చైర్మెన్ అతుల్ జైన్ హామీ ఇచ్చారు.

మాప్రతిపాదనలు అంగీకరిస్తేనే తదుపరి భేటీ– రాహుల్ బొజ్జా

గోదావరి–కావేరి నదుల అనుసంధానంలో 74 టీఎంసీల వాటాకు తగ్గేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా తెలిపారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఏపీ నాలుగు ఇంటర్ లింక్ ప్రాజెక్టులను నిర్మించాలని చేసిన ప్రతిపాదనలను ఆయన వ్యతిరేకించారు.

## కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై విచారణ వాయిదా



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై శుక్ర వారం ఉన్నత న్యాయస్థానం మరోసారి విచారణ చేపట్టింది. కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు అందించారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామని సీజే ధర్మాసనానికి తెలిపారు. అయితే కమిషన్ నివేదికను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. నివేదిక వెబ్‌సైట్‌లో ఉంటే వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం, కమిషన్‌కు మూడు వారాలు, ప్రతివాదుల కౌంటర్‌పై జవాబివ్వడానికి పిటిషనర్లకు వారం గడువిచ్చింది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలుంటాయని ఏజీ చెప్పిన నేపథ్యంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అనంతరం విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

## కూకట్‌పల్లి బాలిక హత్యకేసులో వీడిన మిస్టరీ

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి బాలిక హత్యకేసు పోలీసులు ఛేదించారు. ఐదు రోజులుగా ముమ్మరంగా సాగుతున్న దర్యాప్తులో బాలికను హత్య చేసిన నిందితుని పోలీసులు గుర్తించారు. పదో తరగతి చదువుతున్న ఓ బాలుడు ఈ హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ కేసు దర్యాప్తు లో భాగంగా ఆ ఇంటి పరిసరా ప్రాంతాల్లో వందకు పైగా సీసీ పుటేజీలను పోలీసులు జల్లెడ పట్టారు. అంతేకాకుండా పలు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఎట్టకేలకు మృతురాలు సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.



# ప్రధానోపాధ్యాని గా పదోన్నతి పొందిన శ్రీనివాస్ రెడ్డి



పదోన్నతి పొందిన శ్రీనివాస్ రెడ్డి

ఇబ్రహింపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 22 మండలంలోని కోమటీకోండాపుర్ గ్రామంలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. ఆయన శుక్రవారం మెట్ పల్లి మండలంలోని మెట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఓ పరిశీలన



నిర్వహులతో ఎంపీడీఓ మహమ్మద్ సలీం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 22 మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలీం తనిఖీ చేశారు. విద్యార్థులకు వండే వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని, మెనూ ప్రకారంగా భోజనం అందించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకి షూ పంపిణీ




పిల్లలతో కృష్ణమోహన్

కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 22 కోరుట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జోగన్పల్లి కృష్ణమోహన్ రావు తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు రూ.10,000 విలువైన బూట్లు, సాక్స్ పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులు కృష్ణమోహన్ను అభినందించారు.

# ఉపాధి హామీ పనుల జాతర..



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 22 మండలంలోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రపుర్, ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాలలో శుక్రవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం జరిగింది. ఎర్దండి గ్రామంలో ఎంపిడిఓ మహమ్మద్ సలీం 2 పశువుల షెడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామ సభలో పనుల గురించి వివరించి, 100 రోజుల ఉపాధి హామీ పనులు చేసిన ఉత్తమ కూలీలకు సన్మానం చేసి, కొత్త పనుల మంజూరీ పత్రాలు అందజేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్



శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్ అమృత్ తెలంగాణ ఆగస్టు 22 జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ రాయికల్ మండలంలోని ఆలూరు, వీరాపూర్, ధర్మాజీపేట్, తాట్లవాయి, దావన్ పల్లి, వస్తాపూర్, చింతలూరు, బోర్నపల్లి గ్రామాల్లో రూ. 1.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులను, ఎక్కువ పని దినాలు ఉన్న ఉపాధి హామీ కూలీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో అభివృద్ధి పనులకు సంస్థాపన.




మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ ఆగస్టు 22 మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న వంటగది నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే, పాఠశాలలోని వసతులు, విద్య, భోజన వసతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి.



బాధితులకు సీఎం సాయ నిధి చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 22 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామానికి చెందిన అల్లం కొండ వంశి అనే లబ్ధిదారునికి 19500/- మరియు అర్లీ గొడసేరా గ్రామానికి చెందిన బింగి సునీత అనే లబ్ధిదారులకి 42,500 సీఎం సహాయనిది చెక్కులను ఈరోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కు ముధోల్ మాజీ జి. విఠల్ రెడ్డి, కి. బాధితులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగయ్య,దత్తు, రామ్, ఉన్నారు.

# జిల్లాలో సైబర్ వారియర్స్ పోరాటం

ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న సందర్భంలో ప్రతి జిల్లాలో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఒక సైబర్ వారియర్ ను కేటాయించి ప్రత్యేకంగా సైబర్ పై పోరాటాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో 19 పోలీస్ స్టేషన్లలో సైబర్ విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ కు ప్రత్యేకంగా టీ షర్ట్స్ ను అందజేసి ప్రోత్సహించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్ ను గుర్తించే విధంగా హైదరాబాద్ నుండి సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు ప్రత్యేకంగా తయారు చేయించి జిల్లాకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహన తప్పనిసరి అని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి అవగాహన సదస్సులు పోలీసు మీకోసం సదస్సులు ఏర్పాటు చేసి యువతకు, ప్రజలకు ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న పద్ధతులను సవివరంగా ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కు సంప్రదించాలని తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న %ఎఎవతీఎతీఅఎవ.త్రశీజ.అఅ% అనే వెబ్సైట్ లో ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది ప్రస్తుత సమాజంలో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పోలీసు వ్యవస్థలో అందించబడిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసుల చేతనను, దర్యాప్తును కొనసాగించి నేరస్థులను పట్టుకోవాలని సూచించారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ అనిల్.



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 22 జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రాములు ఆదేశాల మేరకు ఇబ్రహింపట్నం లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి సీఐ వి. అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల సూచనలతో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని, నిమజ్జనం రోజున టపాసులు పేల్చరాదని సూచించారు. గ్రామ పంచాయతీలు, పోలీస్ స్టేషన్ లలో అనుమతులు తీసుకోవాలని, వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ వినాయక మండపాలు రోడ్డుకు అడ్డంగా వేయరాదు అని,రాకపోకలు ఇబ్బందులు కలగనివ్వొద్దు అని అన్నారు, మతాలకు సంబంధించి రెచ్చగొట్టే పాటలు,వేయకూడాదని అన్నారు,రాత్రి పూట డాన్సులు చేస్తూ సినిమా,జానపద పాటలు కాకుండా భక్తి పాటలు వేసి భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని, డీజే లకు అనుమతులు ఇవ్వబడదు అని ఎవరు డీజేలు పెట్టరాదు అని తెలిపారు,సౌండ్ బాక్సు పెట్టదలసిన వారు డీఎస్పీ అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. ప్రతి మండపం దగ్గర పాయింట్ బుక్ పెట్టాలని, ఆన్లైన్ చేసుకోవాలని తెలిపారు, రాత్రి వేళలో పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ కు వచ్చినపుడు పాయింట్ బుక్ లో రాయించుకోవాలని,రాత్రి వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మేము చూసుకుంటాం అని తెలిపారు. నిమజ్జనం ఏ రోజు చేస్తారు ముందుగా తెలియజేయాలి,వినాయకుణ్ణి సరైన సమయం లోపల నిమజ్జనం చేయాలని,తెల్లవార్లు వేయకుండా ఉంచరాదని హెచ్చరించారు,అందరూ భక్తి శ్రద్ధలతో పండగ ప్రశాంతంగా జరుపుకొని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా పండగ జరుపుకోవాలని మేము పూర్తి సహకారం అందిస్తామని ఎస్ఐ తెలిపారు.కార్యక్రమంలో సీఐ, ఎంఆర్వో,ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం..... ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,



ఎమ్మెల్యేను సన్మానించిన దృశ్యం



పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ముధోల్ ఆగస్టు 22 అమృత్ తెలంగాణ ముధోల్ మండల కేంద్రంలో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కూలీ కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడం, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల కూలీ పని దినాలను కల్పించడం ఉపాధి హామీ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముధోల్ మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, డ్రైన్ శంకుస్థాపన చేశారు. ముధోల్ నుండి రువ్వి గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రయాణికులకు , రైతులకు రవాణా సౌకర్యార్థం 9 లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు పనుల ప్రారంభించిన అనంతరం తాసిల్దార్ కార్యాలయం నందు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దృశ్యం

మూడు లక్షల నిధులతో పబ్లిక్ టాయిలెట్స్ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. శివాజీ చౌక్ నుండి హెచ్ పి పెట్రోల్ బాంక్ సుమారుగా 1.5KM వరకు మరమ్మత్తుల పనులను ప్రారంభించారు.

# పొలాల అమావాస్య పండగ ఎడ్లకు కుటుంబసమేతంగా పూజలు నిర్వహించి ఊరేగింపులో పాల్గొన్నబోరంచు శ్రీకాంత్ రెడ్డి



: సొంత గ్రామంలో పోలాల అమావాస్య సందర్భంగా ఊరేగింపులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో ఎడ్లకు పూజ చేస్తున్నా బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నిత్యం రైతుకి సహాయపడే పశువులను పూజించే గొప్ప పండగ పొలాల అమావాస్య పండుగను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డినివాసంలో ఘనంగా నిర్వహించారు.ఆయన స్వగ్రామం మావలలోని అయన నివాసంలో ఉదయం మట్టితో చేసిన ఎడ్లకు శ్రీకాంత్ రెడ్డి , అయన సోదరుడు ప్రశాంత్ రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం గ్రామంలోని ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్, పోచమ్మ ఆలయాల్లో డప్పు చప్పుళ్ల నడుమ ఎడ్ల ఊరేగింపు వేడుకగా నిర్వహించారు. రైతులు, యువకులు, గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎడ్ల ఊరేగింపులో పాల్గొనడం జరిగింది.

# 9 మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్

కంఠేశ్వర్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారముగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా తొమ్మిది మంది ప్రమోషన్ పొంది నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ని గురువారం కలిసారు. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి పిసి లకు హెచ్ సి లుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా ప్రమోషన్ పొందినటువంటి హెడ్ కానిస్టేబుల్ లకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాక గ్రామంలో గ్రామస్తులతో సమావేశమైన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క బోరంచు శ్రీకాంత్ రెడ్డి



: సాధారణ వ్యక్తి రాలుగా వచ్చి మీటింగ్ లో పాల్గొన్న మీనాక్షి నటరాజన్



ఏఐసి సి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఇంద్రవెల్లి: ప్రభుత్వ పథకాల అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించటానికి ఏఐసీసీ తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కతో కలిసి సమాక గ్రామంలో గ్రామస్తులతో సమావేశమై, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సరైన సమయంలో అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రత్యక్షంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వ పథకాల లబ్ది అందని పలువురు గ్రామస్తులను వెంట తీసుకొని ఇంద్రవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పైలట్ ప్రజావాణి బహిరంగ విచారణ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల తరపున మీనాక్షి నటరాజన్ టీం సభ్యులు గ్రామస్తుల సమస్యలను లిఖితపూర్వకంగా అధికారులకు సమర్పించారు. ప్రతి ఒక్క సమస్యపై సమగ్రంగా విచారణ చేసి, తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తామని అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి ఘనముగా చిరంజీవి జన్మదిన వేడుకలు



మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న భీమ్ సేన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సినీ వినీలాకాశంలో తిరుగులేని మెగాస్టార్ గా వెలుగునిస్తున్న నీవు ఇక జనం గుండెలోనూ చిరస్తాయిగా నిలిచి చరిత్ర పూటల్లో నీవే ముఖ చిత్రం నీపేరే చరిత్రతికం పద్మ విభూషణ్ అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు శ్రీ అంజనీ పుత్ర మెగాస్టార్ చిరంజీవి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని నటరాజ్ ఆసియన్ థియేటర్ లో ఈరోజు ఆగస్టు 22 అన్నయ్య చిరంజీవి 70పుట్టినరోజు రోజు వేడుకలు ఘనముగా జరుపుకున్నారు ముందుగా టపాసులు కాల్చి. బండ్ మేలాలతో అభిమానులకు స్వాగతం పలికి కేక్ కట్ చేసి ఒకరిని ఒకరు మిఠాయులు తినిపించి వేడుకలు జరుపుకున్నారు. అన్నయ్య స్ఫూర్తి తో సేవ కార్యక్రమాలు ఎల్లపుడు కొనసాగిస్తామని పేరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ అంజనీపుత్ర చిరంజీవి సేవా సమితి జిల్లా బాలశంకర్ కృష్ణ, భీమ్ సేన్ రేడ్డి, పాక సత్యం, ఉరే గణేష్. ఇజ్జగిరి నవీన్, విట్టల్ కామన్..భూపతి సంతోష్. బోయర్ రవి, నగేష్ దుస, vps సంతోష్, లష్మినారాయణ. నారాయణ్ సిండే, అంకత్ కృష్ణ థియేటర్ మేనజర్. గంగా రెడ్డి, వంశీ.రుక్మ రెడ్డి, అరుణ్. సాయి. గంగన్న. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . లిజై చిరంజీవా సినీ వినీలాకాశంలో తిరుగులేని మెగాస్టార్ గా వెలుగునిస్తున్న నీవు ఇక జనం గుండెలోనూ చిరస్తాయిగా నిలిచి చరిత్ర పూటల్లో నీవే ముఖ చిత్రం నీపేరే చరిత్రతికం పద్మ విభూషణ్ అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి గారి70వ జన్మదిన వేడుకలు శ్రీ అంజనీ పుత్ర మెగాస్టార్ చిరంజీవి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో నటరాజ్ థియేటర్ లో ఆగస్టు 22 అన్నయ్య చిరంజీవి 70పుట్టినరోజు రోజు వేడుకలు ఘనముగా జరుపుకున్నారు ముందుగా టపాసులు కాల్చి. బండ్ మేలాలతో అభిమానులకు స్వాగతం పలికి కేక్ కట్ చేసి ఒకరిని ఒకరు మిఠాయులు తినిపించి వేడుకలు జరుపుకున్నారు.

అన్నయ్య స్ఫూర్తి తో సేవ కార్యక్రమాలు ఎల్లపుడు కొనసాగిస్తామని పేరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ అంజనీపుత్ర చిరంజీవి సేవా సమితి జిల్లా బాలశంకర్ కృష్ణ, భీమ్ సేన్ రేడ్డి, పాక సత్యం, ఉరే గణేష్. ఇజ్జగిరి నవీన్, విట్టల్ కామన్..భూపతి సంతోష్. బోయర్ రవి, నగేష్ దుస, వీ పి ఎస్ సంతోష్, లష్మినారాయణ. నారాయణ్ సిండే, అంకత్ కృష్ణ థియేటర్ మేనజర్. గంగా రెడ్డి, వంశీ.రుక్మ రెడ్డి, అరుణ్. సాయి. గంగన్న. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . లిజై చిరంజీవా

# తలమడుగు మండలం లో వరద ప్రాంతాలను విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యాధులు ప్రబలకుండా తలమడుగు మండలం ఉండం గ్రామం లో ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి , రిజిష్టర్ లో నమోదైన కేసులు, నిర్వహించిన పరీక్షల వివరాలను, ఫీవర్ సర్వే పై ఆరా తీస్తున్నారు దృశ్యం



తలమడుగు మండలం బ్రిడ్జి ప్రాంతం లో వరద ఉధృతి కి నష్టం వాటిల్లిన పంటలను శుక్రవారం పరిశీలించి నష్టం వాటిల్లిన ఎకరాల వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా






తలమడుగు మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని, గోదాము లో ఉన్న యూరియా స్టాక్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలిస్తున్న దృశ్యం.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శుక్రవారం అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం లోని ఉండం గ్రామం లో మెడికల్ క్యాంప్, కొత్తూరు వరద ముంపు ప్రదేశం లో పంట నష్ట పరిశీలన, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాములో ఉన్న యూరియా స్టాక్ వివరాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన, డొ ర్లి గ్రామం లోని శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు . జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా విస్తృతంగా పర్యటించారు. తలమడుగు మండలం యొక్క వివిధ గ్రామాలలో ఏర్పడిన పరిస్థితులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఉండం గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను సందర్శించి అక్కడి వైద్య సేవల పై అధికారులతో చర్చించారు. అనంతరం కొత్తూరు గ్రామం లో వరద ముంపు ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అలాగే, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాములో ఉన్న యూరియా నిల్వలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరువాత, డొర్లి గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పర్యవేక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన వర్షాలకు జిల్లాలో పంటలు రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయని ఈ క్రమంలో తలమడుగు మండలం లో పంటలు, లోలైన్ ఏరియాలు, రహదారులు దెబ్బతిన్న వివరాలను సంబధిత అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, ప్రత్యామ్నాయ, శాశ్వత పరిష్కార సర్వే నిర్వహించి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు. వర్షాల అనంతరం వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్యాంపులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, క్యాంపులు నిర్వహించే చోట కు వెళ్లి పరీక్షకు చేసుకోవాలనీ అన్నారు. అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువకుండ చూడాలని, దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ హితవు పలికారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజ్ మోహన్, DAO శ్రీధర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు. జిల్లా కలెక్టర్



పిల్లలతో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి. జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఏ రైతుని కదిలించిన కన్నీటి గాధలే చెలించి పోయిన మాజీ మంత్రి జోగు రామన్న



పత్తి పంటను పరిశీలించిన మాజీ మంత్రి జోగు రామన్న



పొలాల అమావాస్య సందర్భంగా ఎడ్లకు పూజ చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఏ రైతుని కదిలించిన కన్నీటి గాధలే. చెలించి పోయిన మాజీ మంత్రి జోగు రామన్న అదిలాబాద్ రూరల్ మండలం చందా గ్రామంలో కౌలు రైతులు మాజీ మంత్రి జోగు రామన్న ఎదుట ఆవేదనను వెళ్లగట్టారు.. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలో మాజీ మంత్రి జోగు రామన్న మునిగిన పంట చెల్లెలు పరిశీలించారు.. చాందా గ్రామంలో రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో వారికి ధైర్యాన్ని కల్పించారు.. యువరైతు దోడ నరేష్ కన్నీటి పర్యంతమై తన బాధను జోగు రామన్న ఎదుట వెళ్లగట్టారు.. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# కారు ఎక్కనున్న కమలం నేత..



ఆర్మూర్ :అమృత్ తెలంగాణ: ఆలూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు విజయభారతి శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతు బంధు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల అమలులో లోపాలు, రైతులకు తగిన న్యాయం జరగకపోవడం వల్ల ప్రజలు నిస్సహాయ పరిస్థితి ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పార్టీతో వ్యక్తిగత విభేదాలు లేవు. కానీ ప్రజల సంక్షేమమే నా ధ్యేయం. అందుకే బీఆర్ఎస్ వైపు అడుగు వేస్తున్నాను" అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన పాత్రను గుర్తుచేసుకుంటూ.. ఆయన పాలనలోనే ప్రజలకు సంక్షేమం అందుబాటులోకి వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఈనెల 25న హైదరాబాద్‌లో జరగనున్న బీఆర్ఎస్ భారీ సభలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో తాను అధికారికంగా పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. గతంలో బీజేపీ కోసం విస్తృత స్థాయిలో శ్రమించిన ఆమె, త్వరలో కొత్త రాజకీయ ప్రస్థానాన్ని ఆరంభించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గత ఏడాది కాలంగా భైంసా ప్రాంతంలోని మీ సేవా సెంటర్‌లో జోరుగా సాగిన ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారానికి చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు

## సుమారుగా కోటిన్నర విలువ గల ఆస్తుల స్వాధీనం : నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్...




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : గత ఏడాది కాలంగా భైంసా ప్రాంతంలో ఆన్లైన్ బెట్టింగ్ జోరుగా నిర్వహిస్తున్న బెట్టింగ్ ముఠా సభ్యున్ని నిర్మల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. భైంసా పట్టణానికి చెందిన సయ్యద్ ఆజమ్.ఇతను మీ సేవ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తాడు.ఇతను %ూశ్రీశ్రీ జుఖఅఅవశ్రీ.ఎశీఎ% అనే బెట్టింగ్ ద్వారా ఈ కార్యకలాపాల్ని నిర్వహిస్తాడు. దీనికి సంబంధించి బాధితుల వద్ద బ్యాంక్ ఖాతాలు తీసుకొని, వారి ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సిస్ కూడా తీసుకొని, వాళ్ల ట్రాన్జక్షన్స్ అన్ని కూడా ఇతని అధీనంలో పెట్టుకుని వారికి నెలకు కొంత డబ్బులు ఇస్తాను అని ఒప్పందం కుదుర్చుకుంటాడు. ఇలా బెట్టింగ్ లో వచ్చిన డబ్బులను వేరే అకౌంట్ లో వేస్తూ ఉంటాడు. దానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ ప్రూఫ్ ల కోసం ఫేక్ సర్టిఫికెట్స్ ని క్రియేట్ చేస్తూ ఉంటాడు. ఇన్కమ్ సర్టిఫికెట్స్ ని ఐటీ రిటర్న్ ఫేక్ గా క్రియేట్ చేసి ఈయన దగ్గరనే ట్రాన్సాక్షన్స్ రైట్స్ మొత్తం పెట్టుకుంటాడు. ఇలా వాళ్లకి నెలకి ఎంతో కొంత ఇస్తూ ఉంటాడు.ఇలా ఈయన ద్వారా కొంతమంది మోసపోతారు లక్షల్లో డబ్బులు ఇవ్వకుండా వాళ్ళని ఇబ్బంది పెడుతూ ఉంటాడు. మరియు డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడం జరిగింది. ఇది వరకే ఈ కేసులో ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇంకా లోతుగా అధ్యయనం చేసి ఇందులో ఇంకెవరు ఉన్నారు, వారిని కూడా త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల గారి ఆదేశాల మేరకు ఏఎస్పి భైంసా అవినాష్ కుమార్ ఐపిఎస్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఇందులో ప్రధాన నిందితుడు భైంసా పట్టణానికి చెందిన ఇర్ఫాన్ కాగా, సయ్యద్ ఆజమ్ కూడా సహనిందితునిగా ఉన్నాడు. ఈ బృందం ఓవైసీ నగర్ మందిర సమీపంలో టౌన్ సిఐ గోపీనాథ్ తో కూడిన పోలీస్ బృందం గురువారం రాత్రి మెరుపు దాడి చేసి బెట్టింగ్ నిర్వాహకుణ్ణి అదుపులోకి తీసుకున్నారు.

నిందితుని నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:

1. 16.3 లక్షల రూపాయల నగదు



2. 384.38 గ్రాముల బంగారు ఆభరణాలు(లక్క మరియు దారం తో పాటు కలిపి)
3. 55 గ్రాముల,24 క్యారెట్లు గల మూడు బంగారు బిస్కెట్ బిల్లలు
4. ఆస్తికి సంబంధించి 21 దస్తావేజులు
5.మూడు మొబైల్ ఫోన్లు (ఇందులో ఒకటి పని చేయని ఎమ్.ఐ ఫోన్)
6. ఒక లక్ష రూపాయల విలువ చేసే రోల్ గోల్డ్ వస్తువు
7.ఎనిమిది ఏటీఎం కార్డులు
8.నిందితుని వద్ద ఉన్న బాధితుల యొక్క పాన్ మరియు ఆధార్ కార్డులు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జూదం, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి నేరాలకు పాల్పడితే ఎవరినీ వదలబోమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలకు లోబడకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ను ఛేదించడంలో చాకచక్యంగా పాల్గొన్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, భైంసా ఇన్స్పెక్టర్ గోపీనాథ్, కానిస్టేబుల్స్ జె.జయవంత్ రావు, ప్రమోద్, మాణిక్ రావ్,బాలాజీ, క్రాంతి లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రశంసించారు.

నిందితుని వివరాలు

1.సయ్యద్ ఆజమ్, ఒవైసీ నగర్, భైంసా

ఇది వరకే ఈ కేసులో 8 మంది సహా నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. వారి యొక్క వివరాలు:

1.పులివెల్లి మణికంఠ, నిర్మల్
2.చలమంతుల శివ చారి,నిర్మల్
3.రెహమాన్, భైంసా
4.లక్కాల నరేష్ ,నిర్మల్
5.కారేగం ప్రణయ్,నిర్మల్
6.చేని కళ్యాణ్,నిర్మల్
7.సయ్యద్ ఇర్ఫాన్, భైంసా
8.చిక్కాల వెంకటేష్,నిర్మల్

# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

జిల్లాలోని సైబర్ వారియర్స్ కు టీ షర్ట్స్ అందజేత. ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక సైబర్ వారియర్ ప్రస్తుత సైబర్ మోసాలపై, సోషల్ మీడియాలో జరుగుతున్న నేరాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి. ఈవారం జిల్లా 14 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న సందర్భంలో ప్రతి జిల్లాలో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఒక సైబర్ వారియర్ను కేటాయించి ప్రత్యేకంగా సైబర్ పై పోరాటాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు 19 పోలీస్ స్టేషన్లలో సైబర్ విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ కు ప్రత్యేకంగా టీ షర్ట్స్ ను అందజేసి ప్రోత్సహించడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్ ను గుర్తించే విధంగా హైదరాబాద్ నుండి సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు ప్రత్యేకంగా తయారు చేయించి జిల్లాకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహన తప్పనిసరి అని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి అవగాహన సదస్సులు పోలీసు మీకోసం సదస్సులు ఏర్పాటు చేసి యువతకు మరియు ప్రజలకు ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న పద్ధతులను సవివరంగా ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్కు సంప్రదించాలని తెలియజేయాలన్నారు. లేనియెడల ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న cybercrime.gov.in అనే వెబ్సైట్ నందు ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది ప్రస్తుత సమాజంలో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పోలీసు వ్యవస్థలో అందించబడిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసుల చేతనను, దర్యాప్తును కొనసాగించి నేరస్థులను పట్టుకోవాలని సూచించారు. బాధితులకు వీలైనంత త్వరగా సరైన న్యాయం అందించినప్పుడు పోలీసు వ్యవస్థపై ఉన్న గౌరవం మరింత పెరుగుతుందని సూచించారు. పోలీస్ స్టేషన్లో నందు వచ్చిన ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన దర్యాప్తులను చేసి కేసులను చేదించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో నకిలీ జాబ్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో ప్రజలు యువత నిరుద్యోగులు మోసపోతున్నారనే విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ డి.ఎస్.పి హసీబుల్లా, ఏఎస్ఐ సురేందర్, సైబర్ సిబ్బంది సంతోష్, ఏసుదాస్, శివ సాయి, సైబర్ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈవారం జిల్లాలో నమోదైన సైబర్ నేరాల వివరాలు.

మొత్తం 14 ఫిర్యాదులు అంతగా అందులో కొన్నింటి వివరాలు.

నేరడిగొండ నందు బాధితునికి లాటరీలో డబ్బులు వచ్చిందని 18 వేల రూపాయల జీఎస్టీ కడితే లక్ష రూపాయలు వస్తాయని చెప్పి మోసం చేసిన ఘటన ఫిర్యాదు ద్వారా వెలుగులోకి వచ్చింది.

మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాధితురాలు ఇన్స్టాగ్రామ్ నందు ఆభరణాలు ఖరీదు చేసి వాట్సప్ ద్వారా తాము చేసిన ఆర్డర్లు ట్రాకింగ్ చేయవచ్చు అని మోసపోవడం జరిగిందని ఫిర్యాదు అందింది.

అనవసర లింకులను ఓపెన్ చేయడం వల్ల తెలియని అప్లికేషన్లు మొబైల్ లో డౌన్లోడ్ అయి, వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేసే అవకాశం ఉన్నందున పట్టణంలో ఒక ఫిర్యాదు అందిందన్నారు.

ఇంద్రవెల్లి నందు బయటి దేశాలలో ఉద్యోగం నెలకు లక్షల సంపాదించవచ్చని నమ్మబలికి, బాధితుని వద్ద నుండి 70,000 రూపాయలను తస్కరించడం జరిగిందన్నారు.

ఆన్లైన్ నందు లోన్ అప్లికేషన్ ద్వారా నకిలీ లోన్ అప్లికేషన్లు వివరాలను పొందుపరిచడం తో అతని అకౌంట్ నుండి సైబర్ నేరగాళ్లు 23 వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది.


# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ

సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.


# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



ఈశాన్యామహేశ్వరి



Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com